# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :160 ఎడిటర్ వి.శ్రీనివాసరావు ఆదివారం ఆగస్టు 31 2025


## వెంకన్నపై భారం వేసి
# బుల్లెట్‌లా దూసుకెళతా:

**-కుప్పం నియోజకవర్గానికి చేరిన కృష్ణా జలాలు.. పరమసముద్రం వద్ద జలహారతి**

**-రాయలసీమను రత్నాల సీమగా మార్చే బాధ్యత తనదేనని చంద్రబాబు స్పష్టీకరణ**

**-వైసీపీ హయాంలో ప్రాజెక్టులపై కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేశారని విమర్శ**

**-వచ్చే ఏడాదికల్లా చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ**



పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు కృష్ణా జలాలు చేరుకున్న చారిత్రక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది" అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీర్ణించుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవృక్షంగా మారిందని, దమ్ముంటే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళ్లు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తి చేసి, వంశధార నుంచి పెన్నా నది వరకు నదులను అనుసంధానిస్తే రాష్ట్రంలో కరవు అనే మాటే వినిపించదని స్పష్టం చేశారు. నీళ్లు లేని పరిస్థితి వస్తేనే నీటి విలువ తెలుస్తుందని, భూమిని కూడా ఒక జలాశయంగా మార్చడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధానం ప్రయోజనాలను తెలంగాణ నేతలు కూడా గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది.. అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్

-కేంద్ర ఎన్నికల సంఘంపై సీఎం స్టాలిన్ తీవ్ర ఆరోపణలు

-ఓట్ల సవరణ పేరుతో చోరీకి పాల్పడే అవకాశం ఉందని వ్యాఖ్య

-బీహార్ తరహా పరిస్థితి రాకుండా చూడాలని పిలుపు



2

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!:

-హరీశ్ రావు

-అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా ద పారిపోతున్నారని విమర్శ

-వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని ఆగ్రహం

-సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామన్న హరీశ్ రావు



## మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు..
# దేశ ప్రయోజనాలే ముఖ్యం

**-: అమెరికాకు రాజ్‌నాథ్ కౌంటర్**

-అమెరికా సుంకాల బెదిరింపులపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు

-అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్

-దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టీకరణ

-రైతులు, వ్యాపారుల సంక్షేమం విషయంలో రాజీపడేది లేదని వెల్లడి

-ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన రక్షణ మంత్రి

అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత మిత్రులు గానీ, శాశ్వత శత్రువులు గానీ ఉండరని, కేవలం దేశ శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పెంపు బెదిరింపుల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



2

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను
# కేబినెట్‌లో చర్చిస్తాం

-విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు

-తమ సమస్యలపై వినతిపత్రం అందజేత

-జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి

-సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ

-ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి

-స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన

2

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.శనివారం నాడు విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు.



## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది.ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.



# యల్లంపల్లి ఎస్టీ కాలనీలో పర్యటించిన యానాదుల సంక్షేమ సంఘం, తిరుపతి జిల్లా కమిటీ

తిరుపతి జిల్లా, (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, యల్లంపల్లి ఎస్టి కాలనీలో అక్రమంగా మద్యం అమ్ముతూ యానాదులపై దౌర్జన్యం చేస్తున్నారని యానాదుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా కమిటీ దృష్టికి రాగాఈరోజు యల్లంపల్లి కాలనీకి వెళ్లి బాధిత మేకల కుమార్ కుటుంబాన్ని పరామర్శించి యానాదుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు, తలపల చెంచు మల్లికార్జున రావు, మాట్లాడుతూ మీపై దౌర్జన్యం చేసిన గురవయ్య పై అధికారులతో మాట్లాడి మీకు రక్షణ కల్పించి చర్యలు తీసుకుంటామని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతుంది. ఈ మద్యం మహమ్మారి గిరిజన కాలనీలలో కూడా ప్రవేశించి గిరిజన ఆడబిడ్డల తాళిబొట్లు తే%శీ%చుతుందని తెలిపారు. యానాదుల సంక్షేమ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది.యానాదులపై దౌర్జన్యం చేసిన గురవయ్య పై ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టించి బైండోవర్ చేయించి . శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గారితో మాట్లాడి బైండోవర్ చేయించడం జరిగింది.ఘటన జరగగానే తక్షణం స్పందించిన పోలీసు శాఖ వారికి యానాదుల సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలపడం జరిగింది...ఈ



కార్యక్రమంలో శీను, మేకల కుమార్, యల్లంపల్లి ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యలను

# కేబినెట్‌లో చర్చిస్తాం

ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు.దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.



## సుజాత స్కూల్ విద్యార్థుల సీబీఐటీ ఆధునిక ల్యాబ్‌ల సందర్శన

మొయినాబాద్, (శుభోదయం న్యూస్): మొయినాబాద్ లో గల సుజాత స్కూల్ పదో తరగతి విద్యార్థులు ఈ రోజు చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అత్యాధునిక ప్రయోగశాలలను సందర్శించారు.ఈ సందర్శనలో విద్యార్థులు డ్రోన్ ల్యాబ్, రోబోటిక్స్ ల్యాబ్, 3డి ప్రింటింగ్ ల్యాబ్ వంటి ఆధునిక సౌకర్యాలను పరిశీలించి, వినూత్న సాంకేతిక పరిజ్ఞానాలపై విలువైన అవగాహన పొందారు. ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థి కోఆర్డినేటర్లు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంచారు.

ఈ కార్యక్రమాన్ని డా. జి. ఎన్. ఆర్. ప్రసాద్ మరియు డా. బి. వి. ఎస్. రావు సమన్వయం చేయగా, ఎమ్ సి ఎ 3వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు యాస్మీన్, కరుణాకర్, అరవింద్, మరియు ఆశిష్లు వివిధ ల్యాబ్ లను చూపిస్తూ గైడ్ చేస్తూ, సాంకేతికతల వెనుక ఉన్న సూత్రాలను వివరించారు. సుజాత స్కూల్ అధ్యాపకులు, సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు, ఫ్యాకల్టీ మరియు విద్యార్థి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ విద్యార్థులకు ఆధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతలపూడిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయాలి

### రవాణా శాఖ మంత్రి మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరిన ఎమ్మెల్యే శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయంన్యూస్ ): ఏలూరుజిల్లాలో మారుమూల గా ఉన్న చింతలపూడి నియోజకవర్గంలో సరైన రవాణా సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను శాసనసభ్యులు కోసం కుమార్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.విశాఖపట్నంలో శుక్రవారం సాయంత్రం ఒక వేడుకలో మంత్రి వర్యులతో కలిసి పాల్గొన్న అనంతరం పలు విషయాలపై రోషన్ కుమార్ చర్చలు జరిపారు. శాసనసభ్యులు రోషన్ కుమార్ చేసిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రసాద్ రెడ్డి.



## పదవి విరమణ చేస్తున్న ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ



మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్)ఆగస్ట్30

జిల్లా పరిషత్ బాలికల బెల్లంపల్లి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ ఉపాధ్యాయురాలు గా పనిచేస్తున్న శివ దానం అన్నపూర్ణ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. పాఠశాల లోని తోటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు వారితో పాటు కలిసి ఉన్నటువంటి ఉపాధ్యాయురాలు ఈరోజు నుండి వారికి దూరం అవుతున్నందుకు ఎంతో బాధపడుతూ వారు ఇచ్చినటువంటి స్ఫూర్తితో పిల్లల భవిష్యత్తు తోటి ఉపాధ్యాయుల కు కావలసినటువంటి ముఖ్యంశాలను గుర్తు చేసుకుంటూ అన్నపూర్ణ ఉపాధ్యాయురాలీకి ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల విద్యాశాఖ అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎంఈఓ)జాడి పోచయ్య, మంచిర్యాల జిల్లా డి సి బి ఇన్చార్జ్ మహేశ్వర్ రెడ్డి , ఇతర స్కూలు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

గోపవరం మండలం, (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రాచాయ పేట గ్రామంలో హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఉత్తర్వుల మేరకు మండల న్యాయ సేవ అధికార సంస్థ బద్వేల్ వారి ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వై. జె పద్మ శ్రీ గోపవరం మండలంలో రాచాయపేట హై స్కూల్ ఆవరణం నందు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తులు అక్కడ ప్రజలకు చట్టాలపై అవగాహన




చట్టాలను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై మాట్లాడారు.. మరియు ఉచిత న్యాయ సేవలు ఎలా అందుకోవాలి న్యాయ సేవలు కావలసినవారు 15100 కు ఫోన్ చేసి సలహాలు అందుకోవాలని కోరారు. ఉచిత లాయర్లను ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలో చూచించి ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయ సేవ అధికారి సంస్థను ఆశ్రయించమని కోరారు.. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ డివిఎస్ఆర్ కృష్ణ సెక్రెటరీ మురళి శివ కుమార్ చక్రధర్ న్యాయవాదులు పాల్గొన్నారు.. గోపవరం మండల పోలీసు వారి సహకారంతో ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

## జంగారెడ్డిగూడెం కోర్టుకు ఏలూరు జిల్లా జడ్జ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు పర్యటన

జంగారెడ్డిగూడెం, (శుభోదయం న్యూస్): ఫ్యామిలీ కోర్టు జడ్జి, కం సెవెంత్ అదనపు జిల్లా %డ% సెషన్స్ జడ్జి డాక్టర్ వై. శ్రీనివాసరావు ఇన్స్పెక్షన్ నిమిత్తం జంగారెడ్డిగూడెం కోర్టుకు విచ్చేసినారు.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఎస్.ఆర్. మూర్తి గౌరవ న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ కార్యాలయానికి ఆహ్వానించారు. అనంతరం బార్ హాల్లో జూనియర్ %డ% సీనియర్ న్యాయవాదులకు ఉపయోగపడే విధంగా ఒక ప్రత్యేక క్లాస్ నిర్వహించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విత్తనాల రాజు, వైస్ ప్రెసిడెంట్ సుగుణ కుమారి, లైబ్రరీ సెక్రటరీ లలిత కుమారి, లేడీ రిప్రజెంటేటివ్ రాజీవ్ కుమారి, మహిళా న్యాయవాదులు తోట పద్మిని, వామిశెట్టి హిమబిందు, గెద్ద గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

అలాగే సీనియర్ న్యాయవాదులు పిల్లి పెద్దిరాజు, చిరంజీవి రాంబాబు, మన్నెల్లి గంగరాజు, గుమ్మళ్ల మణికుమార్, డి.ఆర్.వి. కృష్ణ, కురుమేళ్ళ హరితో పాటు అనేక మంది జూనియర్ న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు..

# దేశ ప్రయోజనాలే ముఖ్యం

ఎంతటి ఒత్తిడి ఎదురైనా దేశ ప్రజలు, రైతుల ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.శనివారం జరిగిన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్ 2025లో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఆపాలంటూ, ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకాన్ని విధిస్తూ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ బెదిరింపులను ఉద్దేశించి రాజ్‌నాథ్ పరోక్షంగా స్పందించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా రక్షణాత్మక విధానాలను అనుసరిస్తున్నాయి. వాణిజ్య, సుంకాల యుద్ధం తీవ్రమవుతోంది" అని ఆయన అన్నారు.ఈ పరిస్థితుల్లో భారత్ తన సొంత ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "మా దేశ రైతులు, చిన్న వ్యాపారులు, పౌరుల ప్రయోజనాలే మాకు ప్రథమ ప్రాధాన్యం. వారి సంక్షేమం విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడబోం. మాపై ఎంత ఒత్తిడి పెంచినా మా విధానాలు మారవు" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.ఒత్తిళ్లు పెరిగేకొద్దీ భారత్ మరింత బలపడుతుందని, ఆత్మనిర్భరత లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలు, నైతిక విలువల విషయంలో ప్రధాని మోదీ ఎన్నడూ రాజీపడరని ఆయన గుర్తుచేశారు. భారత్ ఎవరినీ శత్రువుగా చూడదని, కానీ దేశ ప్రయోజనాలకు ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని ఆయన పరోక్షంగా హెచ్చరించారు.

## బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది..

## అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ కేంద్ర ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించే కుట్ర జరగవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో జరిగిన తరహాలోనే ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా బూత్ స్థాయి ఇన్‌ఛార్జులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.డీఎంకే న్యాయవిభాగం కార్యదర్శి, ఎంపీ ఎన్ఆర్ ఇళంగో కుమార్తె వివాహ వేడుకలో స్టాలిన్ తన భార్య దుర్గా స్టాలిన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్రంలోని పాలకపక్షానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో జరిగిన ఓట్ల చోరీ ఎంతటి తీవ్ర ప్రభావం చూపిస్తోందో అందరికీ తెలుసని అన్నారు.బీహార్‌లో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన నిరసన ర్యాలీలో తాను కూడా పాల్గొన్నానని, దానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని స్టాలిన్ తెలిపారు. అలాంటి పరిస్థితి తమిళనాడులో పునరావృతం కాకుండా డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్షాల నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అధికారులు ఏవైనా తప్పులు చేయడానికి ప్రయత్నిస్తే వారిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను అడ్డుకునేందుకు ఎన్ఆర్ ఇళంగో న్యాయపోరాటం చేశారని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రశంసించారు.ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, డీఎంకే కోశాధికారి టీఆర్ బాలు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి సామినాథన్, ఎంపీ తిరుచ్చి శివా తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!:

వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని ఆయన విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామని హరీశ్ రావు తెలిపారు. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకు పైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరామని ఆయన అన్నారు.

# గ్రాస్రూట్, రూరల్ ఇన్నోవేటర్ల కోసం ఏసీఐసీ-సీబీఐటీ గ్రిప్ 3.0 ప్రారంభం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్యభారతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లోని అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ (ఏసీఐసీ) గ్రాస్ రూట్స్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (గ్రిప్ ) 3.0ను విజయవంతంగా ప్రారంభించింది. అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్, భారత ప్రభుత్వ మద్దతుతో, నిరుపేద మరియు నిరుపేద కమ్యూనిటీల నుండి ఆవిష్కర్తలను గుర్తించడం మరియు మార్గనిర్దేశం చేయడం, సమస్యలను పరిష్కరించే మరియు పారిశ్రామికవేత్తలుగా మారడానికి నైపుణ్యాలను సమకూర్చడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఓరియెంటేషన్ డేలో పరిశ్రమ నాయకులు, పర్యావరణ భాగస్వాములు మరియు మార్గదర్శకుల నుండి అంతర్దృష్టులు ఉన్నాయి మరియు మునుపటి %+=ఖ్రా% కోహోర్ట్ ల నుండి విజయ గాథలను ప్రదర్శించారు. మునుపటి బ్యాచ్ లలో అభివృద్ధి చేసిన ప్రోటోటైప్ లను పాల్గొనేవారికి పరిచయం చేశారు, కమ్యూనిటీ సవాళ్లకు తక్కువ ఖర్చు మరియు స్కేలబుల్ పరిష్కారాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసీఐసీ-సీబీఐటీకి చెందిన మార్కర్ స్పేస్, అధునాతన ప్రోటోటైపింగ్, టెస్టింగ్ పరికరాలను కలిగి ఉన్న సెక్టార్ స్పెసిఫిక్ ల్యాబ్ లను విద్యార్థులు సందర్శించారు. సృజనాత్మక ఆలోచనలను ప్రోటోటైప్ లు మరియు స్టార్టప్ లుగా మార్చడానికి ఈ రోజు ఒక రోడ్ మ్యాప్ ను అందించింది, ప్రత్యక్ష అభ్యాసం మరియు మార్కెట్ ఎక్స్ పోజర్ కు ప్రాధాన్యత ఇచ్చింది.

ఈ సందర్భంగా సీబీఐటీ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ అడ్వైజర్ డైరెక్టర్ డాక్టర్ యూకే చౌదరి మాట్లాడుతూ..

ఇన్నోవేషన్ అనేది అర్బన్ టెక్ హబ్ లకే పరిమితం కాకూడదు. గ్రామీణ మరియు అట్టడుగు ఆవిష్కర్తలకు సరైన సాధనాలు, మార్గదర్శకత్వం మరియు వనరులతో సాధికారత కల్పించినప్పుడు నిజమైన ప్రభావం ఏర్పడుతుంది. గ్రిప్ అనేది దాగి ఉన్న సామర్థ్యాన్ని గ్లోబల్ సొల్యూషన్స్ గా మార్చే దిశగా ఒక అడుగు.

ఏసీఐసీ-సీబీఐటీ సీఈఓ డాక్టర్ సన్నీ అగర్వాల్ మాట్లాడుతూ..

"ప్రతి గొప్ప ఆవిష్కరణ ఇంటికి దగ్గరలో ఉన్న సమస్యతో ప్రారంభమవుతుంది. ఈ ఆవిష్కర్తలకు మద్దతు ఇవ్వడం, వారి ఆలోచనలను ధృవీకరించడంలో సహాయపడటం మరియు సరిహద్దులు దాటి ఆవిష్కరణలు వృద్ధి చెందే నెట్వర్కు సృష్టించడం ఎసిఐసి-సిబిఐటిలో మా లక్ష్యం.

గ్రిప్ 3.0 మూడు నెలల పాటు నడుస్తుంది, పాల్గొనేవారికి డిజైన్ థింకింగ్ స్కిల్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ నాలెడ్జ్, ప్రోటోటైపింగ్ వనరులు మరియు స్థిరమైన మరియు కమ్యూనిటీ ఆధారిత ఆవిష్కరణలను సృష్టించడానికి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.





# వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలి: ఇంచార్జి దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం దూబగుంట పంచాయతీ కొత్తపల్లిలో వినాయకుడి మండపాన్ని సందర్శించి గణపతికి ప్రత్యేక పూజలు చేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులు తో ప్రజలకు సకల శుభాలు, విజయాలు కలగాలని ప్రార్థించినట్లు ఇంచార్జి దద్దాల నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, కందుల శ్రీనివాసులు, షేక్ చాంద్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, రేగలగడ్డ నాగరాజు, కోడూరి రామ సుబ్బారెడ్డి, కోటపాటి బాలకృష్ణారెడ్డి,మితికాల బాలకృష్ణ, పోతల రమేష్, శ్రీరామ శ్రీనివాసులు, కోటపాటి రమణారెడ్డి, ఉడుమల మధుసూదన్ రెడ్డి,ముడియాల అనంతరెడ్డి, కోటపాటి వెంకటస్వామి రెడ్డి, కుందురు లక్ష్మీరెడ్డి,చింతలపూడి మల్లికార్జున రెడ్డి, ఒంటెరు నాగయ్య, మితికాల చిన్న బాలయ్య, కుందురు మాల్యాద్రిరెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, కోటపాటి వెంకటేశ్వరరెడ్డి,మితికాల పెద్ద గురవయ్య, చింతలపూడి ప్రసాద్ రెడ్డి, సైకం ప్రసాద్ రెడ్డి, దుగ్గన శ్రీను,రాచకొండ మహేంద్ర, బత్తుల మస్తాన్ రెడ్డి, గోడి నారాయణరెడ్డి, షేక్ కాలేషా, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాసిం,మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంచార, అర్ధసంచార జాతుల విముక్త దినోత్సవంలో డాక్టర్ చంద్రప్ప

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30న (శనివారం) విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్ఫూర్తి పేరిట సంచార,అర్ధసంచార జాతుల విముక్త దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు,సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రప్ప హాజరయ్యారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ నాయకత్వాన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంచార మరియు అర్ధసంచార జాతుల చరిత్రాత్మక పోరాటం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల ఎదుర్కొన్న అన్యాయాలు, స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మార్పులు, ఇప్పటికీ ఉన్న సమస్యలు ఈ సభలో విస్తృతంగా చర్చించబడ్డాయి. ఈ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# బాపట్ల ఫోటోగ్రాఫర్ నాగరాజుకు రాష్ట్రస్థాయిలో మొదటి అవార్డు

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ ఫోటో ఆర్టిస్ట్ విజయవాడ అధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆటోనగర్ జేమ్స్ వారు నిర్వహించిన శ్రీ వడ్డాది సూర్యప్రకాశరావు మెమోరియల్ సలొన్ 2025 ఆగష్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో"గిరిజన జీవనశైలి"అనే అంశంపై నిర్వహించిన ఛాయా చిత్ర పోటీలలో "గుడ్ ఫ్యామిలి" అనే చాయా చిత్రానికి బాపట్ల జిల్లా బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన పవన్ క్లాసిక్ ఫోటోగ్రఫీ అధినేత డా. పి .వి .యస్ నాగరాజు తీసిన ఒడిస్సా లోని బోండా గిరిజనుల ఛాయాచిత్రానికి మొదటి అవార్డు లభించింది.ఈ అవార్డును ది 29 -08 - 2025 న సాయంత్రం గురునానక్ కాలని(కేకే) రెస్టారెంట్ విజయవాడలో



జరిగిన అవార్డు పంక్షన్ లో లయన్స్ క్లబ్ కార్యదర్శి సాయన్న రాము, పారిశ్రామికవేత్త కే బాలాజీ, యునైటెడ్ ఫోటో ఆర్టిస్ట్ ప్రెసిడెంట్ యం. రవీంద్రనాథ్ చేతుల మీదగా అందుకున్నారు అవార్డు వచ్చిన సందర్భంగా ప్రగతి బాపట్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాపట్ల ప్రముఖ ఫోటోగ్రాఫర్స్ నాగరాజు ను అభినందించారు.



# గణనాధుని అన్నదాన కార్యక్రమములో పాల్గొన్న గంగసాని హుస్సేన్ రెడ్డి

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్ ): పామూరు పట్టణం లోని వైయస్సార్ రోడ్డు నందు శుక్రవారం గణేష్ మండపం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి పూజ విగ్నేశ్వరుని పూజ అని విఘ్నేశ్వరుడి పూజతో దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పుట్లూరు యోగేశ్వర రెడ్డి, మన్నే హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం లోని కరెంట్ ఆఫీస్ కాలనీ నందు ఏర్పాటుచేసిన వినాయక మండపం నందు ప్రత్యేక పూజల కార్యక్రమంలో పామూరు ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిటీ వారు ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో చల్లా సుబ్బారావు, నాయబ్ రసూల్, పోలేపల్లి సిద్దయ్య, ఆదినారాయణ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్న అంచురి వెంకటరెడ్డి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ సత్యనారాయణ స్వామి పురం లోని ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు గోపాలపురం టిడిపి నాయకులు మంచూరి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ వినాయక స్వామి పూజ అత్యంత పవిత్రమైనదని తొలి పూజ విగ్నేశ్వర పూజ అని విఘ్నేశ్వరుని పూజించడం వల్ల సకల దోషాలు తొలగిపోతాయని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం గోపాలపురం గ్రామంలో కదిరి బాబురావు కాలనీ నందు వినాయక విగ్రహం ఆయన ఇస్తూ ఉన్నారు.





# ఘనంగా 27వ వార్షిక గణేష్ నవరాత్రుల మహోత్సవములు

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా, గన్నవరం, శాంతి థియేటర్ ఎదుట, పంచాయితీ ఆఫీస్ రోడ్లో శ్రీ విఘ్నేశ్వర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 27వ వార్షిక గణేష్ నవరాత్రుల మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.
ఈ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక మొత్తంలో మహిళలు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో లిఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని శనివారం సందర్శించి గణనాథునికి కనిగిరి వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుడి దివ్య ఆశీస్సులతో సిరి సంపదలతో,సుఖ సంతోషాలతో ప్రజలందరూ నిండు నూరేళ్లు జీవించాలని



మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితుల చేత ఆశీర్వచనం పొంది స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి,యాదాల సాయి కిరణ్,షేక్ చాంద్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి,మంచికంటి మధు, చల్లా సుబ్బారావు , కొత్తూరి వెంకట గోపాల్ , కోట నరసింహారావు, గాదంశెట్టి గురు, రాచూరి సాయి , కామిశెట్టి నారాయణ,కారంశెట్టి నారాయణ, ముడియాల అనంతరెడ్డి ,కోడూరి రామ సుబ్బారెడ్డి, పోతుల రమేష్, శ్రీరామ శ్రీనివాసులు, ఉడుముల మధుసూదన్ రెడ్డి , గోడి నారాయణరెడ్డి, షేక్ కాలేషా, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాసిం, పందిటి ప్రేమ్ చంద్, కారం శెట్టి నితీష్, కొణిజేటి నవీన్,మద్దెల హరీష్, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు..

# విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## - వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బోడవాడ లో గణేష్ మండపాన్ని సందర్శించి లివిఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.విఘ్నాలను తొలగించి విజయపథంలో నడిపించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం గణేష్ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా



సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో గంగసాని హుస్సేన్ రెడ్డి,చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కోడూరి రామ సుబ్బారెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు,ఉడుముల మధుసూదన్ రెడ్డి , గోడి నారాయణరెడ్డి,బూరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,గోవింద కొండారెడ్డి,దొడ్డా నాగభూషణం,బురెడ్డి తిరుపాలు రెడ్డి, మొగల్లూరు మాల్యాద్రి,సింగమనేని నారాయణ,చంపేటి మాల్యాద్రి,చెంబేటి కొండయ్య ,నాగి హనుమంతు, మీసాల నారాయణ,హజరత్ ,పోతినేని శ్రీహరి, హనుమసాని హరి బ్రహ్మం, ఒంగోలు చిట్టిబాబు, ప్రభుదాసు,రమేష్,లక్షణ,రాములు,ఈర్ల మహేంద్ర,బొడ్డు యలమందయ్య,దొడ్డా చెంచయ్య,యుగుటూరి రాములు, దండే బోయిన శ్రీను,బొడ్డు కోటేశ్వర రావు,దొడ్డా యలమంద తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన బోయళ్ళ నారాయణ రెడ్డి

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్):
పామూరు పట్టణ కందుకూరు రోడ్డు నందు విఘ్నేశ్వరుని మండపం నందు శుక్రవారం మాజీ సింగల్ విండో బోయళ్ల నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పామూరు మండల రెవెన్యూ ఆఫీసర్ వాసుదేవర, సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా



నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు, డ్రగ్ ఇన్స్పెక్టర్ గద్దె ఏడుకొండలు, సిఎస్పురం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వి నాయక్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, వరికుటి హనుమంతరావు, కోడిగుంపల నాయిబ్ రసూల్, తోట రవికుమార్, కొండ నరసింహులు, గుత్తి మహేష్, ఓగూరి ఏడుకొండలు, డోలా శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.




# ఆకుపాటి నివాసం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పలువురు ప్రముఖులు

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన భారీ విఘ్నేశ్వరునికి పామూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల ప్రముఖులు, పలువురు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. అనంతరం పసుపులేటి వీరయ్య దంపతుల ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని, అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. వినాయక చవితి నుంచి విగ్నేశ్వరుని మండపం వద్ద ఆకుపాటి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసు మల్లి నరసింహులు, భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు సిబ్బంది, యూనియన్ బ్యాంక్ అధికారులు సిబ్బంది, విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి సిబ్బంది, విద్య శాఖ ఎంఈఓ కోటిరెడ్డి మరియు పలువురు ఉపాధ్యాయులు, ఎఫ్ సి గోడౌన్ అధికారులు మరియు సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డి,బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్ , మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పోతురాజు వెంకటరత్నం, ఎంపీటీసీ నయాబా , జనసేన యలమందుల రహముల్లా, నరసింగు సాంబయ్య , మోబీనా మౌలాలి గద్దె





సుధాకర్, వాయినేని రాఘవ, వార్డ్ నెంబర్లు ఆవుల నారాయణ,నీరుకట్టు రసూల్ , సందాని , గుత్తి మహేష్ , ఇండ్ల నరసింహారావు,గుత్తి కొండయ్య, ఖాజారంతుల్లా, గద్దె శేషు, మెడబలిమి వెంకట రావు, ఫత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లాలో 11 ఓపెన్ బార్లు, ఒక రిజర్వ్డ్ బార్ లాటరీ ద్వారా కేటాయింపు

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, ఆగస్టు 30, (శుభోదయం న్యూస్): ప్రభుత్వం నూతనంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 11 ఓపెన్ బార్లకు మరియు ఒక రిజర్వ్డ్ బార్‌కు లాటరీ ద్వారా కేటాయింపు జరిపినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో బార్ల కేటాయింపు లాటరీ డ్రా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ, మదనపల్లి డివిజన్‌లో మూడు బార్లు, రాయచోటిలో రెండు బార్లు, రాజంపేటలో రెండు బార్లు మరియు కల్లుగీత కార్మికులకు ఒక రిజర్వ్డ్ బార్ సహా మొత్తం 11 ఓపెన్ బార్లకు మరియు ఒక రిజర్వ్డ్ బార్‌కు లాటరీ ద్వారా కేటాయించామని వివరించారు. మదనపల్లిలో అంగజాల రాజన్న, బి. మనోహర్, బండారు నాగరాజులు, రాయచోటిలో దొండ్ల హర్ష వర్ధన్, పేరం ఇరగంరెడ్డి, రాజంపేటలో కె. సురేష్ కుమార్ నాయుడు, కె. సుబ్బయ్యలు, అలాగే కల్లుగీత కార్మికులకు రిజర్వ్డ్ బార్ కేటాయింపులో బి. కొత్తకోట బార్‌ను కుడుము ఆదిత్యకు లాటరీ డ్రా ద్వారా కేటాయించామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన నాలుగు బార్లకు తగినన్ని దరఖాస్తులు రాకపోవడంతో లాటరీ నిర్వహించలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్



అండ్ ఎక్సైజ్ అధికారి జి. మధుసూదన్, ఎ ఈఎస్ జోగేంద్ర, సీఐలు ఎల్లయ్య, గురుప్రసాద్, భీమలింగ, సుబ్బారెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎల్ డి ఎం తో పాటు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## స్వమిత్వ సర్వేను వేగవంతం చేయాలి : ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కారంపూడి (శుభోదయం న్యూస్): ఇల్లు కలిగిన ప్రతి యజమానికి హక్కు కల్పించడానికి స్వమిత్వ పథకం ఉపయోగపడుతుందని ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని 15 గ్రామాలు ఉండగా 11 గ్రామాలలో సర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 7786 గృహాలు ఉండగా ఇప్పటికీ 1296 గృహాలను సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అక్టోబర్ నాటికి పూర్తిస్థాయిలో స్వమిత్వ పథకం సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. దీంతో ఇంటి యజమానులకు హక్కు కలుగుతుందని అన్నారు. సర్వే కొచ్చిన సిబ్బందికి ఇంటి యజమానులు తమ ఇళ్ళ కొలతల వివరాలు తెలియజేయాలని తెలిపారు. సర్వే పూర్తయిన వెంటనే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ సభల్లో ఎలాంటి సమస్యలు రాకుంటే తీర్మానం చేసి వారికి హక్కు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పూర్తిస్థాయి సర్వేను చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో అండ్ పిఆర్డి కె కశిన్యా నాయక్ ,కార్యదర్శులు గడిపూడి వెంకటేశ్వర్లు ,శివకుమార్ ,రామరాజు, రవీంద్ర తదితరులు ఉన్నారు.




## అభయ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న... తెలుగుదేశం పార్టీ యువ కానాల మల్లికార్జున రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వెలసి ఉన్న శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ యువ కానాల మల్లికార్జున రెడ్డి , వీరికి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదలు అందజేశారు. అనంతరం ఆయన సన్మానించారు. అంతకుముందు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి 5 వేల 116 రూపాయలు సమర్పించుకున్నారు. ఆయన వెంట సుంకు సురేష్ ,పుట్టాల శివ యాదవ్, రామాంజనేయులు, మస్తాన్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు .శీలం నరసింహ వినాయక్, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య.





## గణనాధుని దర్శించుకున్న మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గంలో రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని ప్రభు నగర్ గ్రామంలో వినాయకుని సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమిరెడ్డి పల్లె ఓబయ్య పిలుపు మేరకు నాలుగొవ రోజు అయిన శనివారం మండల తెదేపా నాయకులు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, శీలం లక్ష్మీ నరసయ్య గౌడ్ ప్రభు నగర్ గ్రామంలో వెలసిన వినాయకుని విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, శీలం లక్ష్మీ నరసయ్య గౌడ్ ని శాలువా, పూలమాలతో ఘనంగా ఓబయ్య,సన్మానించారు.

## బీ.పీ అగ్రహారం ఓంకార గణపతి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
పట్టణంలోని బీ.పీ అగ్రహారం నందు వినాయకుని మండపంలో అతిపెద్ద వినాయకుని విగ్రహాన్ని ఓంకార గణపతిగా నామకరణం చేసి ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా సుమారు 400 మందికి ఈ అగ్రహారం యువత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం నాడు కూడా ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. 5 వ రోజు ఆదివారం నిమర్జనం కార్యక్రమం జరుగుతుంది భక్తులందరూ వచ్చి అన్నదాన కార్యక్రమం, పూజా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓంకార గణపతి కమిటీ సభ్యులు కోరారు.

## తెలుగు భాషా దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం మహాకవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని పాటించబడుతుంది తెలుగు భాష సంరక్షణ అభివృద్ధి ప్రాచీన వారసత్వం ఆధునిక సవాళ్లు భవిష్యత్తు దిశ వంటి అంశాలను గుర్తు చేసుకోవడానికి ఇది ఒక రూప సందర్భం భాష మన భావోద్వేగాలకు అద్దం. మన ఆత్మ ఈ తకు బలం మనం మన పుట్టిన నేల. సంస్కృతితో అనుబంధం ఏర్పడి మార్గం భాష. తెలుగు మనకు మనకు తల్లి ముద్దు మాటల. మధురం. అల్లసాని పెద్దన. తెనాలి రామకృష్ణ. శ్రీ నాథుడు. వేమన. వంటి కవులు తెలుగు సాహిత్యాన్ని శాశ్వతంగా నిలబెట్టారు. నేటికీ వారి పదాలు మనలో జీవం తో. నిండిన త్వాతిక బోధనను కలిగిస్తాయి తెలుగు భాషా దినోత్సవం వెనుక గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషి అపారమైనది అయినా.. వాడుక భాష..ఉద్యమానికి పితామహుడు అప్పటివరకు సాహిత్యంలో శాస్త్రీయ గంభీరమైన పాకృతి భాష మాత్రమే వాడుకలో ఉండేది ప్రజలకు అర్థమయ్యే సులభమైన పదజాలంతో తెలుగు వ్రాయాలని బోధించాలని ప్రయత్నించారు ఆ ప్రయత్నం వల్లే నేడు పాఠ్యపుస్తకాలు సాహిత్యం పత్రికలు సులభ గ తెలుగులో అందుబాటులో ఉన్నాయి. ఆయనను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుచున్నది. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు తెలుగు భాష కోసం అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్న కవులు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం. వారినిగుర్తించి. అవార్డులు. రివార్డులు. సన్మానాలు. చేయాలని అలాగే ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు సిలబస్లో తెలుగు తప్పకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



## జనసేన నాయకుడికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):ఉమ్మడి కడపజిల్లా బద్వేల్ నియోజక వర్గం %రాజ% శ్రీ బసివి రమేష్ తీవ్ర అశ్వస్థతకుగురై హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు కేంద్రకార్యాలయం ద్వారా 2లక్షల రూపాయలను బద్వేలు జనసేన సీనియర్ నాయకులు తుడిమెళ్ల మురళి ద్వారా రమేష్ సతీమణికి చేర్చి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలనే సందేశాన్ని పంపారు...

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఈనెల 28వ తారీఖున తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో విశిష్ట విజయాన్ని సాధించారు. అక్కడ నిర్వహించిన షాట్ పుట్ పోటీలలో అండర్ 16 నందు బాలుర విభాగంలో తొమ్మిదవ తరగతికి చెందిన జెషిత్ హర్ష మొదటి స్థానాన్ని సంపాదించి బంగారు పథకాన్ని సొంతం చేసుకోగా,అండర్ 14 నందు బాలికల విభాగంలో 8వ తరగతి యశస్వి రెండవ స్థానాన్ని సంపాదించి రజిత పథకాన్ని సొంతం చేసుకోగా, ధృవి ( 7వ తరగతి)మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సొంతం చేసుకుని రాష్ట్రస్థాయిలో పాఠశాలకు కీర్తి ప్రతిష్టలను నిలబెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ,కృషి,పట్టుదల మరియు క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఎ. జి.ఎం సురేష్ మాట్లాడుతూ క్రీడలలో సాధించిన విజయాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుటమే కాకుండా మన సంస్థ ప్రతిష్టలు మరింత పెంచాయని తెలిపి విజేతలుగా నిలిచిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, పి.ఈ.టి మేఘన, ఇన్చార్జులు త్రివేణి, కల్పన మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా వద్దు బ్రహ్మంగారి జిల్లా ముద్దు...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): వందల ఏళ్ళ క్రితం కాలజ్ఞానాన్ని రచించి ఆనాడే బద్వేల్ బస్తి అవుతుందని తెలియజేసిన కలియుగ దైవం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కొలువైన ఉన్నటువంటి ప్రదేశంగానూ రామాయణంను తెలుగులో అనువదించిన కవయిత్రి మెల్ల జన్మించిన ప్రదేశంగానూసుమతి శతకం రచించిన మహాకవి బద్దెన నడియాడిన ప్రదేశం గాను
వేల కొలది అన్నదాత సత్రాలకు స్ఫూర్తిగా నిలిచిన అవధూత కాశిరెడ్డి నాయన కొలువై ఉన్నటువంటి ప్రదేశంగానూ
లంక మల్లేశ్వర స్వామి,మల్లెం కొండేశ్వర స్వామి, బద్వేల్ ప్రాంతం ప్రజల మరో తిరుపతిగా పేరుపొందిన లక్ష్మీపాలెం వెంకటేశ్వర స్వామి....
ఆధునిక దేవాలయాలు అయినటువంటి బ్రహ్మ సాగర్ బద్వేల్ పెద్ద చెరువు లాంటి జలాశయాలు కలిగిన ఈ ప్రాంతం సాంస్కృతికంగానూ వారసత్వ సంపదకుగాను కొలువై ఉన్నది....సెంచరీ ఫ్యాక్టరీ లాంటి పరిశ్రమ కలిగి ఉన్న ఈ ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రాముఖ్యతను దేశవ్యాప్తంగా తెలియజేయుటకు పాలకులు సంసిద్ధులు కావాలని ..అలాగే నెల్లూరు కర్నూలు ఒంగోలు జిల్లాలు సరిహద్దులు కలిగినటువంటి బద్వేల్ ప్రాంతం...పరిశ్రమలు మరియు జిల్లా కార్యాలయాలు నిర్మించుటకు అనువైన ప్రాంతంగా బద్వేలు కలిగి ఉన్నది. .... చారిత్రికంగాను భౌగోళికంగానూ వారసత్వ సంపదను దృష్టిలో పెట్టుకొని బద్వేల్ ను కాలజ్ఞాని అయినా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పేరుతో జిల్లాగా చేయవలెనని పాలకులను చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. ..
అని ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను...
వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లా సాధన సమితి




ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ బీసీ సాధన సమితి దళిత సాధన సమితి విద్యార్థి విభాగం బిజెపి కమ్యూనిస్టు పార్టీలు పెన్షనర్స్ విభాగం మరియు మేధావి వర్గాలు పాల్గొన్న మానవహారం మరియు విలేకరుల సమావేశంలో పై వారందరితోపాటు బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పాల్గొని ప్రసంగించి వీరబ్రహ్మేంద్రస్వామి జిల్లా సాధించుట కొరకు తన సంఘీభావాన్ని తెలియజేసినారు.

## గణనాధుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న సింగం రెడ్డి బ్రదర్స్

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం బేతాయపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలలో స్వామివారి లడ్డు ప్రసాదాన్ని సింగం రెడ్డి బ్రదర్స్ 95000 వేల రూపాయలు పాట పాడడం జరిగింది.. ఈ లడ్డు వేలం పాటలో గ్రామ ప్రజలు పిల్లలు. పెద్ద ఎత్తున పాల్గొని దేవుని ప్రసాదాన్ని దక్కించుకున్నందుకు సంతోష్ వ్యక్తాన్ని తెలియజేశారు.



# పాక్సో చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**- సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతి కుమార్**



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలం దర్భగూడెం లోని సెయింట్ పీటర్స్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు లో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ వి.కాంతి కుమార్ పాల్గొని విద్యార్థులకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. చిన్నారుల రక్షణ చట్టాల ప్రాముఖ్యతతో పాటు, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో అవగాహన పెంచి సమాజానికి మేలు చేస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## శ్రీ శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మహిళలకు.....

## కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్



కారంపూడి, (శుభోదయం న్యూస్): కారంపూడిలో శుక్రవారం స్త్రీ శక్తి భారీ బహిరంగ సభకు మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం కారంపూడి పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లాలో ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలించి ముమ్మరంగా పొలం పనులు సాగుతున్న కూడా మహిళలందరూ తమ పనులను పక్కన పెట్టి స్త్రీ శక్తి భారీ బహిరంగ సభకు అంచనాకు మించి ఎక్కువ మొత్తంలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. పల్నాడు జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం నాలుగు నెలలో ఇలాంటి భారీ బహిరంగ సభను ఎన్నడూ చూడలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారని తెలిపారు , కార్యక్రమం ఏర్పాటులకు సహకరించిన మండలంలోని గ్రామ, మండల నాయకులకూ, కార్యకర్తలకు గోళ్ళ సురేష్ యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శనివారం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సిద్ధి వినాయక యూత్ మరియు గ్రామస్తుల సహకారంతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 4 రోజు వినాయకుని మండపం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్వామి వారికి తనికెళ్ళ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది భక్తులు హాజరయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం స్వామివారి ఊరేగింపు మేళ తాళాలతో గ్రామంలో పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తామని సిద్ధి వినాయక యూత్ సభ్యులు తెలిపారు.

# బార్ అండ్ రెస్టారెంట్ పాలసీ లాటరీ ద్వారా లైసెన్సుదారుల ఎంపిక.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంత రావు పర్యవేక్షణలో, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతులు మీదుగా లాటరీ ద్వారా లైసెన్సు కేటాయింపు జరిగినది.నంద్యాల జిల్లాలో మొత్తం 19 బార్లు జనరల్ క్యాటగిరి, రెండు బార్లు గీత కులాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, మొత్తం 17 బార్లు జనరల్ క్యాటగిరి, ఒక బారు గీత కులాలకు చెందిన వాటికి మాత్రమే లాటరీ ద్వారా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లైసెన్సుదారులను ఎంపిక చేశారు.నందికొట్కూరు మున్సిపాలిటీకి రెండు దరఖాస్తులు, డోన్ మున్సిపాలిటీకి దరఖాస్తులు ఏవి రాలేదు, అలాగే డోన్ గీతకులాలు వారికి కేటాయించిన బార్ కు ఒక దరఖాస్తు మాత్రమే దాఖలు అయినది. కావున ఈ మూడు బార్లకు లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేయలేదు. లాటరీ ద్వారా ఎంపిక అయిన బార్ లైసెన్సుదారులు ఈ రోజే వారి సంవత్సరం లైసెన్సు ఫీజులో ఆరవ వంతు లైసెన్సు ఫీజు రూపంలో చెల్లించాలి. అలా చెల్లించలేకున్నా, బార్ నడుపుకోవడానికి ఎంపిక అయిన దరఖాస్తుదారుడు సుముఖత చూపకున్న రిజర్వు-1, రిజర్వు-2, అని రిజర్వులో ఇద్దరు వ్యక్తులు ఉండేలా లాటరీ ద్వారా వారికి కూడా ఎంపిక చేసి ఉన్నారు. కావున తదుపరి వారికి కేటాయించడం జరుగుతుంది అని ఒక ప్రకటనలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ తెలియచేశారు.
నందికొట్కూరు మున్సిపాలిటీకి రెండు దరఖాస్తులు, డోన్ గీతకులాలు బార్ కు ఒక దరఖాస్తు మాత్రమే చేసుకున్నారు వారికి ప్రభుత్వ నిభందల మేరకు వారు చెల్లించిన దరఖాస్తు రుసుము రూ.5 లక్షల తిరిగిఇవ్వడంతో పాటు, ప్రభుత్వ అనుమతి మేరకు మరొకసారి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్టు ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంత రావు తెలియచేశారు.






# ఎస్.పి.జి హై స్కూల్ హెచ్ఎం జీవలత రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరైన ఎన్ఎండి ఫిరోజ్.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఎస్.పి.జి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన హెచ్ఎం జీవలత రిటైర్డ్ ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. అనంతరం ఫిరోజ్ జీవలత దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే హెచ్ఎం జీవలత కుటుంబ సభ్యులు ఫిరోజ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బర్డ్స్ సొసైటీ చైర్మన్ రాజారావు , మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33 వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ , 38 వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా మీడియా మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నసంతర్పణ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 30 : స్థానిక మీడియా మిత్రుల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మీడియా మిత్రుడు, విగ్రహ దాత నందిపాటి శ్రీరామ్ సునీల్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, అన్నసంతర్పణ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, లడ్డు దాత మర్రి అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారుగా ఈ అన్నసంతర్ప కార్యక్రమానికి 700 మంది దాకా అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లుగా నిర్వాహకులు తెలిపారు. వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ లభించాలని, సమాజంలో శాంతి, సౌభాగ్యం వర్ధిల్లాలని ఈ సందర్భంగా నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, స్థానిక ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణంలో కొలువైన గణనాథులు





ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకోనున్న గణనాథులు యర్రగొండపాలెం మండల వ్యాప్తంగా కొలువు దీరారు. భాజాభజంత్రీలు, మంగళహారతుల మధ్య గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించారు. కొలువు దీరిన గణనాథులకు యర్రగొండపాలెం పట్టణంలో ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. నియోజక వర్గ కేంద్రంలో పర్యావరణాన్ని పరిరక్షించే ఉదేశ్యంతో ప్రముఖ వినాయక మండపాల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించారు. మూడవరోజు కావాడంతో కొందరు ఊరేగింపులతో నిమజ్జనానికి పూనుకుంటున్నారు ,
జిల్లా పరిషత్ మాజీ ఉప చైర్‌పర్సన్ ప్రముఖ వైద్యులు మన్నెరవీంధ్ర వినాయక చవితిని పురస్కరించుకుని తన ఆసుపత్రివద్ద విగ్రహన్ని ప్రతిష్టించి తన సిబ్బంది తో మూడురోజుల పాటు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో ప్రతి సంవత్సరం 9 రోజుల పాటు కొలువు తీరనున్న జాతీయ రహదారి కొలుకుల సెంటర్ లోని గణనాధుడు కమీటి వారు మాట్లాడుతూ పలు సంస్రుతిక కార్యాక్రమాలతో భక్తులను అలలూరించనున్నట్లు తెలిపారు.

# రీసర్వేలో గందరగోళం..

**-ఇతరుల రికార్డుల్లోకి భూమి**

**-అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేత వాసంశెట్టి సుభాష్**

మంగళగిరి, ఆగస్టు 30(శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రజాదర్బార్ లో శ్రీకాకుళం జిల్లా గార మండలం రామచంద్రపురం అగ్రహారం గ్రామానికి చెందిన దండుపాటి యర్రయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో తమ సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాను. చినకాని గణేష్ అనే వైసీపీ నాయకుడు తన భూమిని కబ్జా చేసి పొలంలోకి రాకుండా అడ్డుకుంటున్నాడు. పొలానికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయి. వారి వద్ద ఎలాంటి పొలానికి సంబంధించిన పత్రాలు లేవు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు కార్మిక, కర్మాగార, బాయిలర్స్ %డ% వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.
ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం చౌటపాచర్ల గ్రామానికి చెందిన కసిరెడ్డి సంజీవరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తండ్రి 15 ఎకరాల పొలం కొట్టారు అప్పటి నుంచి ఆ భూమిని సాగుత చేస్తున్నాము. పాసుబుకులు ఉన్నాయి. పన్నులు కూడా కడుతున్నాం. ఆన్ లైన్ లో 100ఏ అని ఉంటే 200ఏ రికార్డుల్లో వాగు పొరంబోకు అని రాశారు. తమ పొలంలో అన్నసముద్రం గ్రామం ఇలాకాలో ఉంది. గత 50 ఏళ్లుగా సాగు చేస్తున్నాం. తమయందు దయవుంచి తమ పొలాన్ని ఆన్ లైన్ చేయాల్సింది అభ్యర్ధించాడు.
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన నాయుడు వెంకట శివప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.183/2లొమె 2.58 సెంట్లు గాను రీసర్వేలో ఎల్పీఎమ్ నెం.1092 నందు య.2.44 సెంట్లు మాత్రమే వచ్చింది. విస్తీర్ణంలో య0.140 సెంట్లు వ్యత్యాసం వచ్చిందని తెలిపారు. తన భూమికి దక్షిణ వైపు ఉన్న సర్వే నం.183/1లో నాయుడు శ్రీనివాసరావుకి 1.96 సెంట్లు మాత్రమే ఉండగా ఎల్పీఎమ్ నెం. 1091లో 2.173 సెంట్లు నమోదు కావడంతో తన భూమిలోని కొంత భాగం వారి రికార్డుల్లో చేరింది. తమయందు దయవుంచి తమ భూమి మొత్తాన్ని తమపేరుతో ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాడు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాసరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుటుంబానికి బండారుపల్లి శివారు గరికపాడు పరిధిలో సర్వే నెం.810/1లో 1.25 ఎకరాలు కుటుంబ సభ్యుల పేర్లపై కలిపి 13.75 సెంట్ల భూమి ఉంది. అనారోగ్యం కారణంగా 15 సెంట్ల భూమిని కౌలు ఇచ్చి దానికి వేసిన ఫెన్సింగ్ ఏర్పాటు చేశాను. సదరు భూమికి దక్షణంవైపు భూమి కలిగిని ఏరువ దేవేంద్రారెడ్డి అలియాస్ బూస్, అతని తండ్రి ఏరువ భాస్కరరెడ్డి పెన్సింగ్ రాళ్లను ధ్వంసం పెన్సింగ్ తీగలు తీసివేశాడు. భూమి అమ్మకపోతే పంట వేయనివ్వమని బెదిరించారు. తనను కులం పేరుతో దూషిస్తూ పోలీస్ స్టేషన్ తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. తమయందు దయవుంచి ఈ సమస్యను పరిష్కరించాలని కోరాడు.
ప్రకాశం జిల్లా దొనకొండ మండలం కొచ్చెర్లకోట గ్రామానికి చెందిన షేక్ జజ్జర్ పీరా గ్రీవెన్స్ లో అర్జీ



ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో పూర్వీకుల సంపాదనలో భాగంగా ఉన్న సర్వే నం. 271/3లో 25 సెంట్ల స్థలంలో తమ తల్లిగారు రిజిస్ట్రేషన్ ద్వారా ఇచ్చిన సుమారు 13 సెంట్లు స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి కొందరు అగ్రకులస్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఇబ్బందులు కలిగిస్తున్నారు. తన దరఖాస్తుపై మండల సర్వేయరుతో సరైన కొలతలు వేయించమని అడిగినప్పటికీ రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.



# బాల్య వివాహాలు చట్టరిత్య నేరం

**-: జడ్జి శ్రీనివాస్ రావు-బాల్య వివాహాలపై అవగాహన సదస్సు**




కారంపూడి (శుభోదయం న్యూస్): జాతీయ, రాష్ట్ర సేవా సంస్థల ఆదేశాల మేరకు గురజాల మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంటా ప్రియదర్శిని సూచనల మేరకు వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కారంపూడి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు బాల్య వివాహాలు ముందస్తు గర్భధారణ వాటి దుష్ప్రభావాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గురజాల సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన తల్లులు రక్తహీనత తోటి పిల్లలు శారీరక మానసిక వైకల్యాలతో పుడతారని తెలియజేశారు. బాలికలను ఉన్నత చదువులు చదివించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. పోక్సో చట్టం నిర్బంధ విద్యా హక్కు చట్టం, ప్రోనోట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాల్మన్ రాజు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామ ఆక్వా ఫీడ్స్ ప్యాక్టరీ కొందరికి ఉపాధి చూపిస్తూ అభివృద్ధి చెందాలని.....

## -గణనాథుని వేడుకున్నా గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలం అజ్జంపూడి గ్రామంలో తాడిశెట్టి రామారావు నూతనంగా నిర్మించిన శ్రీ రామ ఆక్వా ఫీడ్స్ ప్యాక్టరీ వద్దా ఈ రోజు వినాయకుని విగ్రహాన్ని ఊరేగింపు సందర్భంగా గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొని వినాయకుని విగ్రహాన్నికి కొబ్బరి కాయ కొట్టి పూజలో పాల్గొన్నారు. ఆమే ఈ సదర్భంగా మాట్లాడుతూ వినాయుకుని చల్లని దీవెనలతో మా తమ్ముడు తాడిశెట్టి రామారావు నూతనంగా నిర్మించిన శ్రీ రామ ఆక్వా ఫీడ్స్ ప్యాక్టరీ భాగా అబివృద్ధి చెంది కొందరికి ఉపాధి చూపిస్తూ తన ప్యాక్టరీ మరింత అబివృద్ధి చెందాలని గణనాథుని వేడుకునట్లు అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు.అనంతరం గ్రామ పెద్దలు గొంది పరంధామయ్య నక్కా కృష్ణ, గండికోట గోవర్ధన, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, గండికోట నాంచారయ్య తడిశెట్టి వెంకటేశ్వరరావు గార్లతో కలిసి వచ్చిన ప్రజలందరికీ అన్నం, ప్రసాదం వడ్డించినట్లు తెలిపారు అలాగే ప్రజలందరికీ వినాయకుని దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.అనంతరం డప్పు వాయిద్యాలుతో బుద్ధవరం గ్రామం ప్రధాన విధులలో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏలూరు కాలువ దగ్గర విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.



# యధావిధిగా వికలాంగుల పెన్షన్లు పంపిణీ ఎంపీడీవో భార్గవి

చాట్రాయి, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చాట్రా యి మండలంలో 43 వికలాంగుల పెన్షన్లు వెరిఫికేషన్ లో ఉన్నా కూడా రద్ద అవలేదని యధావిధిగా వికలాంగు లకు పెన్షన్లు పంపిణీ చేయడంజరుగుతుందని చాట్రాయి మండల ఎంపీడీవో భార్గవి తెలిపారు. చాట్రాయి మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఎంపీపీ లంకా నిర్మ ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి .శివ శంకర్ మాట్లాడుతూ చాట్రాయి మండలంలో పదివేల ఎకరాలు వరి సాగు చేయడం జరుగు తుందని, ప్రతి రైతు ఈ క్రాఫ్ నమోదు చేయించు కోవాలని, ఈ క్రాప్ నమోదు చేయించుకు నేటువంటి రైతులు యొక్క పంటను ఆర్బికే ద్వారా అమ్ముకోటానికి అవకాశం ఉంటుందని అన్నారు.రైతులుయూరియా కోసం ఎదురుచూ స్తున్నారని వచ్చే నెల 5వ తేదీన అన్ని సొసై టీలకు యూరియా వస్తుందని తెలిపారు. యూరియాకు బదులుగా నానో యూరియా స్ప్రేయింగ్ సుకోవచ్చు
ని దీనివలన భూసారం పెరుగుతుందని,మామూలు యూరియా అధికంగా వాడటం వలన భూసారం తగ్గి పంటకు మేలు చేసే మిత్ర పురుగులు చనిపో తాయని అన్నారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల.సుబ్బారెడ్డిమాట్లాడుతూ
యూరియా వచ్చిన తర్వాత తమ సిబ్బందితో ప్రతి ఒక్క రైతుకి అందే విధంగా చూడాలని కోరారు. చీపురుగూడెం ఎంపీ టీసీ సభ్యులు స్వరూప రాణి మాట్లాడుతూ చీపురుగూడెం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి
వీలు లేకుండా పాఠశాలలో గుంతలు పడ్డయని వెంటనే మరమ్మతులు చేయించే చర్యలు చేపట్టాలని అడగగా నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వం పాఠశాలలో అభివృద్ధికి ఎంపిక చేయడంజరుగుతుందని తప్పనిసరిగా చేస్తా వని మండల విద్యా శాఖ అధికారి బ్రహ్మ చారి సమాధానం చెప్పారు. ఎంపీటీసీ సభ్యురాలువెల్లంకి .సుజాత మాట్లాడుతూ తల్లికి వందనం పథకం లో విద్యార్థులకు 8000, 9000 మాత్రమే వచ్చా యని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని మిగిలిన డబ్బులు కూడా విద్యార్థులకు అందే విధంగా చేయా లని అన్నారు. పీహెచ్ సి.వైద్యాధికారివిజయలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా ఇతరత్రా వ్యాధులనుండి ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,వరల తొట్లలో నీరు నిలవ ఉండకుండా వారానికి ఒకసారి శుభ్రం చేసి మంచినీటినినింపుకోవాలని అన్నారు. ఉద్యాన వన శాఖ అధికారి ఆర్ .హేమ మాట్లాడుతూ చాట్రాయి మండలంలో 8 వందల హెక్టార్ల పామాయిల్ పెంపకం టార్గెట్ ఉండగా 650 హెక్టార్లలో పామాయిల్ మొక్కలు నాటడం జరిగిందని, ఏలూరు జిల్లాలో చాట్రాయి మండలం ప్రథమ స్థానంలో




నిలిచిందని అన్నారు. ఎంపీపీ లంకా.నిర్మల మాట్లాడుతూ సర్వసభ్య సమావేశము సమాచారము
ప్రజా ప్రతినిధికి అందేలాగా గ్రామ కార్య దర్శి సమాచారం ఇవ్వా లని అన్నారు .సర్వసభ్య సమావేశానికి హాజరు కాని ప్రభుత్వ అధికారులపై చర్యలుతీసుకోవడం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతిని ధులు, ప్రభుత్వ అధికా రులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## -సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖపట్నంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటా తిరిగి గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వివరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయని పథకాలు ,వైఫల్యాల గురుంచి ప్రజలకు వివరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, విద్యాధీవేన ,కాపునేస్తం, ఈ బీసీ నేస్తం, ఉచిత పంటల భీమా ,వైయస్సార్ చేయూత ,కంటి వెలుగు ,వైయస్సార్ పక్క గృహాలు, వైయస్సార్ లా నేస్తం, వైఎస్ఆర్ బీమా, విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను కుల మతాలకు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అమలు చేయడం జరిగిందన్నారు. శ్రీ శక్తి ఉచిత బస్సు తగినన్ని బస్సులు లేక తొక్కిసలాట జరిగి మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలు



అందరికీ ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సుపరిపాలన సాగాలంటే వైసీపీని ఆదరించాలని కోరారు.అనంతరం విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం మహిళా విభాగం సమావేశంలో కదిరి బాబురావు పాల్గొని పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైసీపి అధ్యక్షులు కెకె రాజు ,వాలంటరీ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి శ్రీనివాసరెడ్డి ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివరామ కృష్ణ ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి ,కార్పొరేటర్లు పద్మారెడ్డి ,శశికళ 13 వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ,మహిళా అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూసమస్యల పరిష్కారానికి సువర్ణ అవకాశం

బిట్రగుంట, (శుభోదయం న్యూస్) :
జిల్లాలోనిగిరిజనులు ఎదుర్కొంటున్న భూసమస్యలపరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ఒకసువర్ణఅవకాశాన్ని కల్పించిందని, జిల్లాకలెక్టర్ ఆనంద్ ఆదేశాలమేరకు ఈనెల6వతేదీన అన్నిరెవెన్యూడివిజనల్ కార్యాలయాలలో ప్రత్యేకగ్రీవెన్స్ నిర్వహించి వారిభూసమస్యలను తక్షణంపరిష్కరించేందుకుచర్యలు తీసుకుంటున్నట్లు జిల్లాసమీకృత గిరిజనఅభివృద్ధిసంస్థప్రాజెక్టుడైరెక్టర్ భూమిరెడ్డిమల్లికార్జునరెడ్డిశనివారం ఒకప్రకటనలోతెలిపారని,బోగోలు మండలతాసిల్దార్ సానాశ్రీనివాసులు రెడ్డితెలిపారు.
అదేక్రమంలోసెప్టెంబర్1వతేదీననాగులవరం,జక్కపల్లి గూడూరు 2వతేదీన తాళ్లూరు, బోగోలు 3న కోవురుపల్లి, మంగమూరు 4నవిశ్వనాథరావుపేట, ఏనుగులుబావి 5న బిట్రగుంట, సిద్ధవరంవెంకటేశ్వర పాలెం 6న జువ్వలదిన్నె, సిఆర్ పాలెం గిరిజనప్రాంతాలలో ఆరుసంవత్సరాలు వయసుఉన్న గిరిజనపిల్లలకు జననధ్రువీకరణపత్రాలఆధారంగా, 7సంవత్సరాలుదాటినవారికి దోమినల్ ధ్రువీకరణపత్రాలనుసిద్ధంచేసి ఆధార్ నమోదుచేయించవలసిందిగా ఆయాశాఖలఅధికారులనుఆదేశించి ఉన్నందున, ఆయాగ్రామాలప్రజలుఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని మండలపరిషత్ అభివృద్ధిఅధికారి సుబ్రహ్మణ్యం కోరారు.





# భూ సేకరణ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## -సింగరేణి సంస్థ సిబ్బంది పరిపాలన, సంక్షేమ విభాగ సంచాలకులు గౌతమ్ పొట్రు

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్)
ఆగస్టు 30, సింగరేణి పరిధిలో భూసేకరణ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని సింగరేణి సంస్థ సిబ్బంది పరిపాలన, సంక్షేమ విభాగ సంచాలకులు గౌతమ్ పొట్రు అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లతో కలిసి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, ఎస్టేట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సిబ్బంది పరిపాలన, సంక్షేమం విభాగ సంచాలకులు మాట్లాడుతూ సింగరేణి పరిధిలో చేపట్టే భూసేకరణ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని తెలిపారు. ఈసందర్భంలో భూ యజమానులు, సింగరేణి సంస్థ సమన్వయంతో వ్యవహరించాలని,ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన సంచాలకులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సింగరేణి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడిని దర్శించుకున్న సిపి సివి ఆనంద్





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్ట్ 30: కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లిలో గత 30 ఏళ్లుగా రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణనాథుడిని, హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సి.వి ఆనంద్, పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి, ముంబై లాల్ బాగ్ విగ్నేశ్వర గణనాథుడిని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సిపి ఆనంద్ తో పాటు పోలీస్ అధికారులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి సి.వి ఆనంద్ మాట్లాడుతూ... విద్యాగరపతి ఆలయంలో గణనాథుడికి వెండి, బంగారు ఆభరణాలతో చక్కగా ప్రతిష్ఠించారని అన్నారు. సికింద్రాబాద్ నార్త్ జోన్ లోని ఎంతో క్రమశిక్షణతో వినాయక మండపాన్ని ఎంత చక్కగా సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ, అన్ని నిబంధనలతో మండపాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కగా ఏర్పాట్లు చేసినందున, పోలీస్ శాఖ తరపున నార్త్ జోన్ లో మొదటి బహుమతి అందజేస్తామని సిపి ఆనంద్ తెలిపారు. నగరంలోని వినాయక మండపం నిర్వాహకులు, రాణా ప్రతాప్ యువసేన మండపాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నత అధికారులతో పాటు, రాణా ప్రతాప్ యువసేన నిర్వాహకులు ప్రభు కుమార్ గౌడ్, రాము గౌడు, జంపన రవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నాటి స్నేహితుడు భాస్కర్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన స్కూల్ మిత్రులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 30: జేవియర్స్ హై స్కూల్ మిత్రుడు భాస్కర్ జన్మదినోత్సవాన్ని వారి చిన్న నాటి మిత్రులు కూకట్పల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారికి శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చెహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు



కర్క నాగరాజు, ఓంన్ని హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధన్నారం వెంకటరమణ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కోడిచర్ల అశోక్, కేర్ హాస్పిటల్ సేల్స్ మేనేజర్ దాసోజు శ్రీనివాస్ చారీ, సిని కోఆర్డినేటర్ కాట్రాజ్ శ్రీనివాస్, వ్యాపార వేత్తలు పండుగ వేణు, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి వేడుకల్లో అజ్మీరా శ్యామ్ నాయక్

కొమరం భీమ్ జిల్లా (శుభోదయం న్యూస్):
ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ జైనూర్ మండలం, పట్నాపూర్ గ్రామంలోని పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి ఉత్సవంలో పాల్గొని పూలాజీ బాబా సిద్ధమహా యోగ పీఠాన్ని దర్శించుకున్నారు. బాబా ఆశీస్సులు తీసుకున్న అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూబాబా చూపిన బాటలో



నడుస్తూ,మద్యానికి, మాంసనికి దూరంగా ఉండి నీతితో నిజాయతి తో కుల మత వర్గ బేదాలు లేకుండా అందరితో కలిసి ముందుకు సాగి ఉన్నత విద్యలో ముందుకు సాగాలని బాబా ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి కృషి చేస్తాని అన్నారు. అలాగే అధ్యాత్మికంగా బాబా సూచించిన మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు.
ఈ కార్యక్రమం లో పూలాజీ బాబా సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ దాదా,ఉప అధ్యక్షుడు వామన్,దుర్కె సుభాష్, రాథోడ్ రమేష్ సుద్దాల శ్రీనివాస్, దండుగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెం వినాయచవితి వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన "ఆళ్ళ" దంపతులు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : మంచిపనులకు విఘ్నాలు తొలగించి చెడుపనులకు విఘ్నాలు కలిగించి జగతి గతిని నడిపే స్వామి విఘ్నేశ్వరుడని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో తమ ఆవరణలో యువ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయకచవితి వేడుకల్లో రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రంగన్నగూడెం మాజీ సర్పంచ్ ఆళ్ళ మణికృష్ణ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గతేడాది వినాయకచవితి స్ఫూర్తితో ప్రగతి పనులు మొదలు పెట్టారని అవి సాగుతున్నా మరింత ఊపు అందుకోవాల్సిందని గణనాధుని దీవెనలతో ప్రగతి వెల్లివెరిసేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కృషి చేయాలని సూచించారు. అలాగే వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు త్వరగా కోలుకోవాలని గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, కసుకుర్తి వేణుబాబు,ఆలపాటి రాంబాబు యువ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తుమ్మల విజయ్, నెరుసు వెంకటేశ్వరరావు, తుమ్మల శ్రీనివాసరావు, మేకల ప్రసాద్, గొరిపర్తి తరుణ్, గోళ్ళ రాజా, వెనిగళ్ళ జ్ఞానశేఖర్, కొలుసు రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



## కోతకు గురైన చెరువుగండ్లను పరిశీలించిన మండల తహసిల్దార్ రజనీకుమారి

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 30:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ శివారులో ఉన్న వెంకన్నగారి చెరువులో చెరువుగండ్లను,బీటలు వారిన ప్రాంతాన్ని శనివారం నాడు మండల తహశీల్దార్ రజనీకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరద ఉద్ధృతి కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన చెరువులు నీటి కోతకు గురయ్యాయని చుట్టుపక్కల చెరువులు కుంటలు వాగుల్లో వరదలు కొంతమేరకు ప్రవహిస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు ప్రజలు ఎవరూ చేపలు పట్టడానికి వాగులోకి వెళ్లరాదని తెలిపారు. ఈ సమయంలో చిన్న పిల్లలు చేపలు పట్టడానికి ఆసక్తి ఎక్కువగా చూపుతారని వారిని చెరువులు కుంటలు వాగుల వద్దకు తల్లిదండ్రులు వెళ్ళనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రామాయంపేట ఏఇ ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో చెరువులలో ఇసుక మట్టి సంచులతో బీటలు వారిన ప్రాంతాన్ని మూసివేయాలని రైతులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఇరిగేషన్ మండల రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభం

### -పాలమూరు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగం : డాక్టర్ ఆదిత్య పరశ్రీ స్వామి






తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్ట్ 30: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నాయకులకు అక్షయ్ రికార్డింగ్, మరియు డబ్బింగ్ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుందని, శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రం పీఠాధిపతి, శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరశ్రీ స్వామి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అక్షయ్ రికార్డింగ్ స్టూడియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారి చేతుల మీదుగా ప్రారంభించి, నిర్వాహకులు మీసాల రామన్నకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆదిత్య పరశ్రీ స్వామి మాట్లాడుతూ... రాజకీయ నాయకులకు, స్వచ్ఛంద సంస్థలకు, జానపదా గేయ కవులకు, కళాకారులతో, వివిధ మంచి మంచి పాటలు పాడిస్తూ, మీసాల రామన్న తనకంటూ ఒక గుర్తింపు పొందారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ప్రముఖ గాయకులు రచయిత కవి. కాక అంజన్న. కౌన్సిలర్ కళావతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినోద్ కుమార్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. కృష్ణయ్య, తెలంగాణ జానపద కళాకారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్ర సాగర్, లంబడి హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు శివనాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ధూంధాం కళాకా పాము నాగులు, సురేష్, గాయకుడు సంధ్యారాణి, శ్యామల, రచయిత ఉందేకోటి కృష్ణయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, కవులు కళాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనం కోసం సర్వాయికుంటను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 30:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలోని జాతీయ రహదారి పక్కనున్న సర్వాయికుంటను మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఆధ్వర్యంలో శనివారం నాడు మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం కోసం సర్వాయికుంటకు వచ్చే వినాయకులకు మున్సిపల్ సిబ్బంది వినాయకులు నిలబడుటకు గాను రహదారులను సరిగ్గా ఉండేటట్లు జేసీబీ సహాయంతో చదును చేయాలన్నారు. బుష్ కటింగ్ చెత్తచెదారాలను కూడా వెంటనే శానిటేషన్ సిబ్బందిచే తొలగించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్యకు సూచించారు. హైవే రోడ్డు నుండి చెరువులో వరకు గణేష్ లు నిమజ్జనం చేయువరకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ శాఖ అధికారులకు నిమజ్జనం కోసం తప్పకుండా క్రేను ఏర్పాటు చేయాలని తెలిపారు. నిమ్మజ్జనం కోసం వచ్చే భక్తుల త్రాగునీటి కొరత లేకుండా మున్సిపల్ సిబ్బంది చూడాలని భక్తులు అక్కడ కూర్చోవడానికి టెంట్లు కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి వెంకన్న

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): జిల్లాలో నకిలీ మందుల వ్యాపారం యదేచ్ఛగా సాగుతున్నది క్వింటాలుకు కేవలం కొన్ని వందల రూపాయలకు కొనుగోలు చేసే నాసిరకం మందులను,కొన్ని వేల రూపాయలకు అమ్ముకుంటూ వ్యాపారులు లక్షల్లో, కోట్లలో లాభాలు గడిస్తున్నారు. ఇంకొందరు అయితే ఏకంగా సబ్ డీలర్ గా అవతారం ఎత్తి నకిలీ మందులను సిండికేట్ గా ఏర్పడి ఫర్టిలైజర్ షాపులకు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో డీలర్ నెలకు లక్షల్లో టర్నోవర్ చేస్తున్నారు. పెద్ద డీలర్ల నుంచి చిన్న దుకాణాలకు,అక్కడి నుంచి గ్రామాల్లోని ఏజెంట్లకు ఈ నకిలీ మందులు చేరి, చివరికి అమాయక రైతు చేతికి చేరుతున్నాయి. అర్హత లేని షాపులు పుట్ట గొడుగుల్లా జిల్లాను దాటి మండలం, గ్రామాల్లోకి ప్రవేశించాయి. దీంతో నకిలీ ఎరువులపై వ్యవసాయ శాఖ అధికారుల నిఘా కొరవడింది. క్షేత్రస్థాయిలో తనిఖీలు తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టడం, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో నకిలీ దందా పెరిగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో నకిలీ ఎరువుల బెడద తమకు మరింత భారాన్ని మోపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున వెంటనే నకిలీ విత్తనాలు , మందులు అరికట్టాలని లేనిచో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల మూలంగా అనేక ప్రాంతాల్లో పంట నష్టం జరిగింది. వెంటనే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనావేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. గోదావరి పరివాహక ప్రాంతం వెంట ఉన్న రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు వీరిని ఆదుకోవడానికి శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.




## అకాల వర్షాలలో ప్రజల ప్రాణాలను రక్షించిన పోలీసు అధికారులకు సన్మానం

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 30:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు సహాయకచర్యల్లో భాగంగా తన పోలీసు సిబ్బందిని ఎంతగానో ప్రోత్సహించి పగలనక రాత్రనక నిరంతరం కష్టపడి ప్రజల ప్రాణాలను మరియు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రాణాలను రక్షించడమే కాకుండా ప్రజలకు సేవ చేయడంలో ముందుడి ఎంతగానో శ్రమించి ప్రోత్సహించినటువంటి రామాయపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ లను రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు బిజెపి నాయకులు శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర ఎజిక్యూటివ్ మెంబర్ చింతల శేఖర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం ప్రశాంత్ గౌడ్ పట్టణ ఓబిసి అధ్యక్షులు నాగరాజు బాసం అనిల్ అల్లాడి రమేష్ ఇప్ప పాండు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లంపల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత,

#### ముప్పు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక జారీ చేసిన రామగుండం ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్

రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు నుండి నీళ్లను వదిలినందు వలన మరియు వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్స్ ఎత్తి నీళ్లు కిందకు 6.0 లక్షల క్యూసెక్కుల కంటే అధికంగా వదిలే అవకాశం ఉన్నందున మరియు పార్వతీ (సుందిల్ల) బ్యారేజ్ అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన నది పరివాహక ప్రాంతం లోని మల్కాపూర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీ లలో రాత్రి సమయం లో వరద నీరు వచ్చే అవకాశం ఉందని రామగుండం తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్ పేర్కొన్నారు. కావున పైన తెలిపిన ప్రదేశాలలో నివసించు ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనని మరియు చేపలు పట్టేవారు గాని, పశువులు గాని, గొర్రెలు గాని అలాగే పల్లెకారులు, గొర్రె కాపరులు మరియు రైతులు నది పరివాహక ప్రాంతానికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండవలెనని కోరనైనది. ఈ హెచ్చరికలు గోదావరి నదికి వరదలు ఉన్నన్ని రోజులు అనగా అక్టోబర్ చివరి వరకు వర్తిస్తాయని గమనించగలరు





## సింగరేణి కార్మికునికి బీసీ అసోసియేషన్ తరపున ఘనమైన వీడ్కోలు సత్కారం

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయంన్యూస్): ఆర్ జి 2 ఏరియాలోని ఎస్%ఒ%డి సెక్షన్లో ఈరోజు పదవీ విరమణ పొందినటువంటి వివిధ కార్మికులకు బిసి అసోసియేషన్ అర్జీ టు బ్రాంచ్ ప్రెసిడెంట్ డీజీఎంఐడి మురళీకృష్ణ మరియు జనరల్ సెక్రెటరీ నవీన్ ఆధ్వర్యంలో ఎస్%ఒ%డి బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాలి రవీందర్ మరియు జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీధర్ నాయకత్వంలో మరియు పొలవేణి నరేష్ ఇతర ప్రముఖులతో కలిసి వారిని ఘనంగా సన్మానం చేసి సాగనంపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీసీ కుల బాంధవులు మరియు అన్ని ట్రేడ్ యూనియన్లకు సంబంధించిన నాయకులు కూడా పాలు పంచుకున్నారు అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

## రామాయంపేటలో రైతుల పడిగాపులు కొనసాగుతున్న యూరియా సంక్షోభం

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 30:- రాష్ట్రంలో రైతులకు ఎరువుల కోసం కష్టకాలం ఇంకా తగ్గలేదు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రానికి రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెల్లవారుజాముననే తరలివచ్చారు. కిలోమీటర్ల పొడవున క్యూలైన్లు కట్టి చేతిలో ఆధార్ కార్డులు,పాసుబుక్కులు పట్టుకున్నారు కానీ,ఆశించిన యూరియా మాత్రం అందక రైతులు పడిగాపులు కాస్తున్నారు. వానలు కురుస్తున్నా,ఎండలు మండుతున్నా పట్టించుకోకుండా రైతులు లైన్లలో నిలబడి ఉన్నారు. శనివారం ఉదయం కూడా సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు వచ్చి,వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట గుంపులుగా క్యూలైన్లలో నిలబడ్డడం చూస్తే ఇక మరొకవైపు అధికారులు ముందు రోజు టోకెన్లు ఇచ్చినా యూరియా సరఫరా అందడం లేదంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోతున్నాయంటూ,జీవనాధారం పోతుందంటూ బాధలు వ్యక్తం చేస్తున్నారు. రైతు చెబుతున్న మాటలు వింటే వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. నిజంగానే యూరియా కష్టాలు రైతులకు ఎప్పుడు తగ్గుతాయో వేచి చూడవలసిందే?



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

## -స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని వెంటనే సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో స్థానిక ఎమ్మెల్యే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యలు డిమాండ్ చేశారు.శనివారం మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మహాధర్నా కార్యక్రమం చేపట్టింది ఈ ధర్నాకార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజు,రాజయ్య లు మాట్లాడుతూ 37 గ్రామపంచాయతీలు ఉన్న వలిగొండ మండలంలో అనేక ప్రజాసమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయని ప్రజలు ఆ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామపంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించిన ఒక్క రూపాయి కేటాయించకపోవడంతో వారు సమస్యల్ని పరిష్కారం చేయలేకపోతున్నారని వెంటనే మండలంలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని భీమ లింగం కత్వపై బ్రిడ్జిని నిర్మిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించిన నేటికీ బ్రిడ్జి మంజూరు చేయకపోవడం వల్ల పరిసర గ్రామాల ప్రజలు అకాల వర్షాలు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణంపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రొద్దుటూరు నుండి వర్కట్పల్లికి వెళ్లే మూసి పై హై లెవెల్ బ్రిడ్జి లేక గ్రామానికి చెందిన అనేక మంది నిరుద్యోగులు వివిధ పరిశ్రమల్లో పనిచేయడం కోసం వెళుతున్న సందర్భంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని 20 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే దీనిపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి అనుసంధానంగా ఉన్న అనేక లింకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నాయని వెంటనే మండల వ్యాప్తంగా అధ్వానంగా మారిన బీటీ రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఏదుళ్ళగూడెం రైల్వే బ్రిడ్జి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్థానికంగా గ్రామ పంచాయతీల్లో నిధులు లేక పారిశుధ్యం పడకేసిందని సీజనల్ వ్యాధులు ప్రజలకు రాకముందే అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి గ్రామాల్లో వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించి పిచ్చి మొక్కలను నివారించేందుకు మందులను పిచికారి చేయాలని డిమాండ్ చేశారు,వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ వరకు వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని గోకారం వరకట్పల్లి గ్రామాల మీదుగా నేలపట్లకి వెళ్లే ఈదుల వాగు పై బ్రిడ్జిలు నిర్మించాలని,వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీ మీదుగా వెళ్లే భీమ లింగం కాల్వపై నూతన బ్రిడ్జిలను ఇరువైపులా గోడలను నిర్మించాలని, భీమలింగం ఆసిఫ్ నగర్ కాలువల్లో చేరిన గుర్రపుడెక్క ఆకును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్య సేవలను అందించాలని,రెడ్లరేపాక,పులిగిల్ల గ్రామాల్లో ఉన్న పల్లె దావకానాలకు నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు మొత్తం 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథ్ నాయక్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర




శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజులఆంజనేయులు, కల్యూరి రామచందర్, కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య,కవిడే సురేష్,కల్యూరి ముత్యాలు,బూడిద మణెమ్మ,మండల నాయకులు చీరక శ్రీశైలం రెడ్డి,రాధారపు మల్లేశం,పలుసం స్వామి,గూడూరు బుచ్చిరెడ్డి,కర్నాటి మత్స్యరాణి,శీలం ఇందిర,చేగురి నగేష్, దొడ్డి బిక్షపతి,కొండూరు సత్తయ్య,తుమ్మల నర్సిరెడ్డి, సలిగంజి రాజయ్య,రేపాక ముత్యాలు,మెట్టు రవీందర్ రెడ్డి,గూడూరు వెంకటరెడ్డి,ఉండాటి పాపయ్య,కందకట్ల సాయి రెడ్డి,ఆకుల మారయ్య,చేగురి నరసింహ,ద్యాన బోయినయాదగిరి,ఎర్వ వెంకటేశం,గుమ్మడి యాదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రగతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 6 ఎంఓయూలు.

కుప్పం,ఆగస్టు 30 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుని వలె కుప్పం సమగ్ర అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికను అమలు చేస్తున్నారు. ముందు చూపుతో విడివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుప్పం ప్రాంత సమగ్ర అభివృద్ధికి తన విజన్ తో ముందుకు పోతున్నారు. ఇప్పటికే కుప్పం ప్రాంతంలో పలు పరిశ్రమలు ఏర్పాటుకు ఎంఓయూలు కుదుర్చుకున్నారు. తాజాగా తన రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా 30వ తేదీ శనివారం మరో ఆరు ఎం ఓ యు లను కుదుర్చుకున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ లు పాల్గొన్నారు. కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్- ఐటీసీతో ఒప్పందం చేసుకున్నారు. వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్ల పాటు నిర్వహించేలా ఒప్పందం చేసుకున్నారు. కుప్పంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం,కుప్పం నియోజకవర్గంలో 10వేల మంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటంతో పాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ చేసుకున్నారు.కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. రూ. 1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును ఉత్పత్తి చేయనున్న కింగ్స్ వుడ్ సంస్థ,ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు.కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసిన పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్.రూ. 150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70 నుంచి 100 శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను తయారు చేయనున్న పయనీర్ యాంప్స్ లిమిటెడ్. మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్న పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్.బెంగుళురుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం.లి మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం అవగాహనా ఒప్పందం




చేసుకున్న ఎత్రెయాల్.

రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు.అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం. రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించిన రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ.మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ఒప్పందం చేసుకున్నారు.




# స్ట్రీట్ లైట్లు రిపేరింగ్ కు ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్ విన్నపం మేరకు,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డిసౌజన్యంతో గ్రామంలో 40 స్ట్రీట్ లైట్ రిపేరింగ్ ఖర్చుకు పదివేల రూపాయలు సొంత నిధులుగ్రామపంచాయతీ దగ్గర గ్రామ సెక్రెటరీ కి మెకానిక్ కు సిబ్బంది సమక్షంలోఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కసిర బోయిన లింగయ్య యాదవ్ జక్కిడి సాయి రెడ్డి పోలేపాక నర్సింహ గుండె గాని లక్ష్మణ్ గౌడ్,వేముల ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుందుభి మోగించిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు .

కుప్పం,ఆగస్టు 30 :ఎంటెక్ మరియు ఎంబీఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు విజయదుంధిబి మోగించారు.

కుప్పం ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్) జులై నెలలో లో నిర్వహించిన ప్రథమ సంవత్సరం ఎంటెక్ మరియు ఎంబీఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా బి.సి నాగరాజ్,వైస్ -చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్ , జవహర్ లాల్ నెహ్రు సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము, ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ వి బి.చిత్ర , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ భాస్కరన్ , కళాశాల కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ ఎం.సోమసుందరం లు కలసి సంయుక్తంగా శనివారం నాడు విడుదల చేసారు. ఈ సందర్బంగా బీసీఎన్ విద్య సంస్థల అధినేత డా బి.సి నాగరాజ్ మాట్లాడుతూ ఎంటెక్ మరియు ఎంబీఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ,కళాశాల లోని వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని ఈ సందర్బంగా విద్యార్థులకు సూచించారు. ఎంటెక్ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎం.ఏకాంబరం ,89.19శాతం, మార్కులతో ప్రథమ స్థానం లోను , పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన పి.దయాసాగర్, 88.78 శాతం మార్కులతో ద్వితీయ స్థానం లోను , మరియు అదే విభాగానికి చెందిన పఠాన్ గౌసల్ అజాం , 86.89 శాతం మార్కులతో తృతీయ స్టానం లోను ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఎంబీఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తేఎస్. సౌమ్యశ్రీ ,87.13 శాతం మార్కులతో ప్రథమ స్థానం లోను ,బి.ఎల్.నాగలక్ష్మి , 87 శాతం మార్కులతో ద్వితీయ స్థానం లోను ,వి. హర్షిత , 83.25 శాతం మార్కులతో తృతీయ స్టానం లోను మరియు అత్యధిక శాతం విద్యార్థులు డిస్టెంక్షన్ మరియు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.ఈ విజయానికి కారణమయిన విద్యార్థులను మరియు అధ్యాపకులను విద్యాసంస్థల చైర్మన్ డా .బి.సి.నాగరాజ్,కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ -చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్.సాగర్ రాజ్ మరియు విభాగాధిపతులు అభినందించారు.




# సీసీ కెమెరాలు ద్వారా డిజిటల్ స్క్రీన్ పై లైవ్‌లో చూపించే ఏర్పాట్లు చేపట్టండి.

## -ఇరిగేషన్ మంత్రి, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన.-హంద్రీనీవా పైలాన్ ఆవిష్కరణ.

కుప్పం,ఆగస్టు 30 :కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిలకించారు. శనివారం కుప్పం పరమ సముద్రం వల్ల జల హారతి ముగిశాక చెరువులో బోటులో ప్రయాణించి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం హంద్రీనీవా పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీటిపారుల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ముఖ్యమంత్రి సందర్శించారు.

మల్యాల ఎత్తిపోతల నుంచి కృష్ణా జలాలు కుప్పానికి చేరుకున్న తీరును వివరిస్తూ ఫొటో ఎగ్జిబిషన్.

మధ్యలో రిజర్వాయర్లను, చెరువులను ఏ స్థాయిలో నింపామనే విషయాన్ని సీఎంకు వివరించిన మంత్రి నిమ్మల, ఇరిగేషన్ అధికారులు.

హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీరు చేరిన విధానాన్ని వివరిస్తూ ప్రదర్శించిన మ్యాపులను పరిశీలించిన సీఎం చంద్రబాబు.

రిజర్వాయర్లల్లో నీరు ఏ విధంగా నింపుతున్నాం.. ప్రవాహాలు వస్తున్న తీరును జనానికి అర్థమయ్యేలా సీసీ కెమెరాల ద్వారా లైవ్ లో చూపించే ఏర్పాట్లు చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడుకు ,ఇరిగేషన్ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు..

నీటి విలువ, ఇరిగేషన్ కోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే అంశాలను, ఎన్ని రోజుల్లో నీటిని తరలించామనే విషయాలను వివరిస్తూ లైవ్ డెమానిస్ట్రేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

చిన్నారులకు, యువతకు నీటి విలువ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అవగాహన పెంచడంతోపాటు చరిత్ర కూడా తెలియచెప్పాల్సిన





అవసరం ఉందన్నారు.హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్ ఆవిష్కరించిన సీఎం.

చంద్రబాబు జలహారతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60 చోట్ల జలహరతులు ఇచ్చిన కుప్పం ప్రజలు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.